నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, నవంబర్ 11 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలో మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

శ్రీరాంనగర్, ఎంఐజీహెచ్, మురాద్‌నగర్ కుంట, ఆసిఫ్‌నగర్ మెయిన్ రోడ్, రహనుమా దెక్కన్, మిలన్‌టాకీస్, జేబా బాగ్, ఖాజాగుల్షన్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

ఎస్‌బీఐ కాలనీ, ప్రియా కాలనీ, హీరానగర్, మహేశ్‌నగర్, చైతన్య కాలేజీ ప్రాంతాలు

ఉదయం 11:30 నుంచి 12 గంటల వరకు..

హుమాయూన్‌నగర్, మెహిదీపట్నం, ఎంఐజీహెచ్, శ్రీరాంనగర్, మురాద్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

కార్గిల్ యోధుడు, అత్యున్నత పరమవీర చక్ర అవార్డు గ్రహీత యోగేంద్రసింగ్ యాదవ్‌ను లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు వివేక్‌వర్ధన్, వికాస్‌వర్ధన్, వంశిక నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కలిసి ఆశీర్వచనాలను తీసుకున్నారు. - అబిడ్స్

బీఈడీ రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో అందుబాటులో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు.

పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు



గోల్నాక తులసీనగర్‌పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, నవంబర్ 11: నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ తులసీనగర్ కాలనీలో రూ.30 లక్షలతో ఆధునీకరించిన పార్కును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నామని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించేలా రకరకాల మొక్కలు నాటి చిన్నా, పెద్దా ఇంటిల్లిపాది సేద తీరేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఇంద్రసేనారెడ్డి, సంతోష్ కుమార్, దినకర్ బాబు, రామారావు, శైలజ, ప్రమీల, మంజు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

అంబర్‌పేట, నవంబర్ 11 : నల్లకుంట డివిజన్ నరేంద్రపార్కు వద్ద ఓ బిల్డర్ చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని అంబర్‌పేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. సోమవారం ఉదయం టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుమిత్ర నేతృత్వంలో సిబ్బంది అక్కడకు వచ్చి కూల్చివేతలు చేపట్టారు. ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం చేస్తున్న బిల్డర్ జీ ప్లస్ త్రీ అనుమతి పొంది నాలుగో అంతస్తు నిర్మాణం పూర్తి చేసి ఆపై పెంట్‌హౌస్‌ను నిర్మించాడు.

దీనిపై టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందడంతో వారు వచ్చి పరిశీలించి అక్రమమని తేల్చారు. పైభాగంలోని పెంట్ హౌస్ గోడను కూల్చివేసి ఆ తర్వాత నాలుగో అంతస్తు స్లాబ్‌కు డ్రిల్లింగ్ మిషన్‌తో రంధం చేసి వెళ్లిపోయారు. అయితే అక్రమంగా నిర్మించిన అంతస్తును పూర్తిగా కూల్చివేయకుండా రంధ్రం చేసి వెళ్లిపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నామమాత్రంగా ఈ కూల్చివేతలేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు?

సర్దార్‌పటేల్ కళాశాల విద్యార్థులకు 13 పథకాలు

అబిడ్స్, నవంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ఇంటర్ కాలేజీ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో సర్దార్‌పటేల్ కళాశాల విద్యార్థులు 13 పథకాలు సాధించారు. తొమ్మిది మంది గోల్డ్ మెడల్స్, ఇద్దరు బ్రాంజ్ , ఇద్దరు సిల్వర్ మెడల్స్ సాధించగా కళాశాల మేనేజింగ్ కమిటీ ప్రతినిధులు రంగారెడ్డి విద్యార్థులను అభినందించారు.

చైర్మన్ పదవి ఇవ్వండి

అబిడ్స్ : పార్టీ కోసం 33 ఏండ్లుగా పని చేస్తున్న తనకు మేరు కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించాలని మేరు సంఘం నాయకుడు పొల్కం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం మేరు కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో పార్టీ పటిష్టత కోసం పాటుపడిన తనకు చైర్మన్ పదవిని కేటాయిస్తే మేరు కులస్తులకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, మేరు కులస్తులు తనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

ప్రగతి సమాజ్ దీపావళి మిలన్

దీపావళి మిలన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా
చిత్రంలో కమల్ నారాయణ్ అగర్వాల్, గోవిందరాథి

అబిడ్స్, నవంబర్ 11: రాజస్థానీ ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో దీపావళి మిలన్ కార్యక్రమాన్ని అబిడ్స్‌లోని తాజ్‌మహల్ హోటల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో మరింత ప్రేమ భావాలను పొంపొందిస్తాయన్నారు. రాజస్థానీ ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దీపావళి మిలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రగతి సమాజ్ ప్రతినిధులు సౌమ్య మిశ్రాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ.కె. మహంతి, ఆర్.కె. శర్మ, బి. చంద్ర శేఖర్‌రావు, బి. సురేందర్‌రెడ్డి, రాజస్తాని ప్రగతి సమాజ్ అధ్యక్షుడు కమల్‌నారాయణ్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి గోవిందరాథి, దీపావళి మిలన్ కన్వీనర్ రమేశ్‌బంగ్ పాల్గొన్నారు.

లలితకళల్లో ప్రోత్సహించాలి

సంగీత గురువులను సన్మానిస్తున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 11 : చిన్నారులను లలితకళల్లో ప్రోత్సహించాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. మహతి ఆర్ట్, విజయ్‌నగర్ కాలనీ 21వ వార్షికోత్సవాలు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో వైభవంగా జరిగాయి. ప్రముఖ సంగీత గురువు వింజమూరి లక్ష్మి శిష్య బృందం త్యాగరాయస్వామి, అన్నమయ్య, ముత్తుస్వామి దీక్షితార్ కీర్తనలు గానం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు కె. సంజయ్‌కి వీల్‌చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి సి. గోపీనాథ్‌రెడ్డి, రచయిత సుదర్శన్, సింగర్ డి. రాఘవాచారి, జర్నలిస్ట్ ఎం. రవికుమార్, జ్యోతిష్య నిపుణులు డాక్టర్ డి. లక్ష్మికామేశ్వర్,ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వెంకటాచార్యులు పాల్గొన్నారు.

'నారీశక్తి నాట్యహేళ' అవార్డు ప్రదానం

అవార్డును బహూకరిస్తున్న మాజీ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి

రవీంద్రభారతి, నవంబర్ 11 : జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో 'నారీశక్తి నాట్యహేళ' అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి విచ్చేసి పేరిణి నృత్యకారిణులు దువ్వూరి వాచ్చల్యేంద్ర, అభిమాణిక తల్లీకూతుళ్లకు 'నారీశక్తి నాట్యహేళ' అవార్డును బహూకరించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ లయన్ కేవీ రమణారావు సభాధ్యక్షత వహించిన కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన వేణుగోపాలాచారి మాట్లాడుతూ.. ప్రాచీన నాట్యకళలు, మనదేశ వారసత్వ సంపదలని ప్రతిఒక్కరూ కూచిపూడి, భరతనాట్యం, పేరిణి నృత్యాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఇందుకోసం పిల్లలు చదువుతో పాటు నాట్యశాస్త్రాన్ని అభ్యసించే విధంగా నాట్యగురువులు కృషి చేయాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మన కళలు, సంప్రదాయాలు విరాజిల్లుతున్నాయని, పాశ్చాత్యులు కూడా మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, ప్రముఖ నాట్యగురువు పేరిణి కుమార్, డా. కాంతిలాల్‌జైన్ పాల్గొన్నారు.



కర్నాటక, మైసూర్ సిటీ మత్స్యశాఖ కార్యాలయంలో కర్నాటక రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ గణేష, సిబ్బంది తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు స్వాగతం పలికి సన్మానించారు. రాష్ట్రంలో చేపల పెంపకం, అమ్మకాల గురించి చైర్మన్‌కు వివరాలు అందజేశారు. - అబిడ్స్

సన్మానం..

ప్రజలు, పోలీస్ అధికారుల సహకారంతో సదర్‌ను శాంతియుతంగా నిర్వహించినట్లు తెలంగాణ యాదవ సేవా సంఘం కన్వీనర్ చిట్టబోయిన వినోద్ యాదవ్ తెలిపారు. యాదవసేవా సంఘం ఆధ్వర్యంలో నారాయణగూడలో నిర్వహించిన సదర్ సమ్మేళన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి సహకరించినందుకు ఏసీపీ శంకర్‌ను యాదవ సంఘం ప్రతినిధులు సి.వినోద్ యాదవ్, అశోక్‌యాదవ్, రవియాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు.

- కాచిగూడ

కులగణనలో నమోదు చేసుకోవాలి

కురుమ సంఘ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న
ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం

అబిడ్స్, నవంబర్ 11 : కులగణనలో ప్రతి కురుమ దరఖాస్తు ఫారాలను నింపి అధికారులకు అందజేయాలని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కోరారు. ముస్లింజంగ్ వంతెన వద్ద ఉన్న రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కురుమ సంఘం కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కులగణనతో కురుమలకు మేలు జరుగుతుందని, జనాభాలో అత్యధికంగా కురుమలున్నారని, నిరుద్యోగ కురుమ యువత తమ ప్రాంతంలో ఉండే కురుమ కులజులు కూడా సర్వే ఫారాలను అందజేసే విధంగా ప్రయత్నించాలన్నారు. రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికలను త్వరలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లాల వారీగా కమిటీలను వేసి రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. కోకాపేట్‌లో నిర్మించిన కురుమల ఆత్మ గౌరవ భవనాన్ని త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుందన్నారు. ఈ భవనంలో చండీశ్వర భారతీయ ఎడ్యుకేషన్ సొసైటీని ఏర్పాటు చేసి సొసైటీ పేరిట ఇంజినీరింగ్ కళాశాలను నెలకొల్పేందుకు అవసరమైన అనుమతులు పొందేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ, గ్రామం, జంట నగరాలల్లోని 150 డివిజన్లలో కురుమలు సర్వేలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్యామ మల్లేశం, సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్ట మల్లేశం, చీర శ్రీకాంత్, కొలుపుల నరసింహ, రెక్కాల కొండల్ రాజు, రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్, ఎక్కాల కన్నా, చిట్టం శైలేందర్, జెట్ట శివకుమార్, కాలె అమర్‌నాథ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమగొండ బాలమణి, మిరియాల విజయ పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత



మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 2 లక్షలకు సంబంధించిన ఎల్వోసీని సోమవారం కిషన్‌బాగ్‌కు చెందిన లబ్ధిదారు నవనీత కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బేగ్.

- మెహిదీపట్నం

శాలువాలు వద్దు.. నోట్ బుక్స్ ఇవ్వండి

శాలువాలు వద్దని, పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌బుక్స్‌ను ఇవ్వమని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎన్.శరత్‌శ్యామ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నోట్‌బుక్స్ అందజేశారు.

- కాచిగూడ

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలో ప్రతిభ

విజయనగర్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కల్యాణ్‌రామ్ కుస్తీ పోటీలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సంపాదించాడు. మూడు రోజులుగా కుల్సుంపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఈ పోటీలలో ఆసిఫ్‌నగర్‌కు చెందిన అశోక్, చంద్రకళ దంపతుల కుమారుడు కల్యాణ్‌రామ్ పాఠశాల తరపున పాల్గొని 37 కేజీల బరువు కేటగిరీలో ప్రథమ విజేతగా నిలిచాడు. కల్యాణ్‌రామ్‌ను పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సులేమాన్, పీడీలు హరిక్రిష్ణ, ఓం మధుప్రసాద్ తదితరులు అభినందించారు.

- సుల్తాన్‌బజార్

కొమిరెడ్డి సేవలు చిరస్మరణీయం

కాచిగూడ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొమిరెడ్డి రాములు దంపతులు అందించిన సేవలు చిరస్మరణీయమని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ అన్నారు. కాచిగూడలో ఏర్పాటు చేసిన రాములు, జ్యోతి సంస్మరణ సభలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం కొమిరెడ్డి రాములు దంపతులు పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తులని పేర్కొన్నారు.

పుట్‌పాత్‌పై మహిళ మృతి

కాచిగూడ : పుట్‌పాత్‌పై మహిళ మృ తి చెందింది. కాచిగూడ ఏఎస్సై మోతీలాల్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని మహిళ(45)కాచిగూడ రైల్వేస్టేషన్ పుట్‌పాత్‌పై అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం అందుకున్న ఏఎస్సై అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురికి తరలించారు. మృతిరాలి ఒంటిపై ఆకుపచ్చ జాకెట్, నీలి రంగు చీర ధరించి ఎత్తు 5.2 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 90590 08010లో సంప్రదించాలని కోరారు.

రైలు ఢీకొని కూలీ..

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని కూలీ మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. ఆగపూర ప్రాంతానికి చెందిన గోపాల్ కుమారుడు బి.మహేందర్ (43) కూలీ. ఆరు రోజుల క్రితం బుద్వేల్–శివరాంపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతోఆ వ్యక్తి పక్కనే ఉన్న కాలువలో పడి మృతి చెందాడు. సోమవారం సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ,నవంబర్ 11: వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన బాలరాజు పెయింటర్. కొన్నేండ్లుగా బాలరాజుకు మతిస్థిమితం లేదు. దీంతో ఇంట్లో సోమవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శాటిలైట్ ద్వారా విద్య అభినందనీయం

ఎడ్యుకేషన్ స్టూడియోను ప్రారంభోత్సవంలో లక్ష్మీనారాయణ

ఖైరతాబాద్, నవంబర్ 11 : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటర్నెట్ లేకుండా శాటిలైట్ ద్వారా విద్యానందించడం స్వాగతలించాల్సిన విషయమని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. లక్డీకాపూల్‌లో గ్రామీణ విద్యాజ్యోతి భారత్, ఐ లెర్న్ ఇంజిన్స్ మెటాలెర్న్ ఇన్‌స్పైర్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాటిలైట్ డిజిటల్ ఎడ్యుకేషన్ స్టూడియోను లక్ష్మీనారాయణ, ట్రెస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, లెర్న్ ఇన్‌స్పైర్ చైర్మన్ కల్యాణ్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అధ్యక్షుడు డాక్టర్ కులభూషణ్ శర్మ, ఆలిండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డైరెక్టర్ ఆగస్టిన్‌తో కలిసి ప్రారంభించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన దేశంలో నేటికీ ఇంటర్నెట్ సౌకర్యం లేని గ్రామాలున్నాయని, అలాంటి తరుణంలో శాటిలైట్ ద్వారా విద్యార్థులకు విద్యను చేరువ చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ విద్యాజ్యోతి వ్యవస్థాపకులు డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ ట్రెస్మా సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడ్జెట్ స్కూళ్లలోకి డిజిటల్ ఎడ్యుకేషన్ తీసుకువస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావు పాల్గొన్నారు.

చిన్నారులపై వీధికుక్కల దాడి

గోల్నాక, నవంబర్ 11: అంబర్ పేటలో ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేయడంతో గాయపడ్డారు. బాధిత కుటుంబ సభ్యులు భాస్కర్, సంధ్యారాణి దంపతులు అంబేద్కర్ నగర్‌లో నివసిస్తున్నారు. వారి కుమారుడు శ్రేయణ్(3), కుమార్తె త్రిష (2).. సోమవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా ఒక్కసారిగా రెండు వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులకు గాయాలు కాగా..ఇది గమనించిన తల్లిదండ్రులు వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక దవాఖానకు తరలించారు.

పట్టపగలు.. వెలుగుతున్నవి

నల్లకుంట డివిజన్‌లోని పలుప్రాంతాల్లో పదిరోజులుగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నవి. జీహెచ్‌ఎంసీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్ఖానా లైన్, ఇందిరానగర్, న్యూ ఇందిరానగర్ బస్తీల్లో సమస్య ఉందని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. మరమ్మతుల విషయంలో సకాలంలో స్పందించని ఎలక్ట్రికల్ విభాగం అధికారులు పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలను పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- కాచిగూడ

శ్రీవిశ్వబ్రాహ్మణ.. కార్యవర్గం ప్రమాణ స్వీకారం

అంబర్ పేటలో ప్రమాణ స్వీకారం చేస్తున్న విశ్వబ్రాహ్మణ సమైక్య సంఘం ప్రతినిధులు

గోల్నాక, నవంబర్ 11 : అంబర్‌పేట నియోజకవర్గం శ్రీ విశ్వబ్రాహ్మణ సమైక్య సంఘం నూతన కార్యవర్గ ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం అంబర్‌పేట పటేల్ నగర్ లోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్వీబీఎస్ఎస్ జాతీయ వ్యవస్థాపకుడు జైన్‌చారి, చీఫ్ ఎలక్షన్ అధికారి శ్రీకాంత్‌చారి హాజరై... నూతనంగా ఎన్నికైన సంఘం ఇన్‌చార్జి రామాచారి, చైర్మన్ కొక్కండ స్వామిచారి, వైస్ చైర్మన్ గన్నోజు కృష్ణాచారి, అధ్యక్షుడు వెన్నోజు కృష్ణాచారి, ప్రధాన కార్యదర్శి సింగోజు నరేంద్రచారి, కోశాధికారి కందిపెంటాచారి, ఉపకోశాధికారి వి.నాగాచారి, ఉపాధ్యక్షుడు ధర్మాజీ బాలచంద్రంచారి, బ్రహ్మాజీ లక్ష్మణ్‌చారి, ప్రధాన సలహాదారుడు ఎం.శ్రీకాంత్‌చారి, సలహాదారులుగా గన్నోజి ఆనంద్‌చారి, సంతోష్‌చారి, సాయిచారి, సంయుక్త కార్యదర్శిగా పుల్లూరి శంకరాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆందోజు రవీంద్రచారి, పుల్లూరి అశోక్‌చారిలతో ప్రమాణ స్వీకారం చేయించారు.